జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 01-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 262 పేజీలు: 4 వెల : రూ.7






జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 01-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 262 పేజీలు: 4 వెల : రూ.7



# శ్రీముఖలింగం..
# భక్తజనసంద్రం

✱ నేత్రపర్వం.. చక్రతీర్థ స్నాన ఘట్టం ✱ శివనామస్మరణతో మార్మోగిన నదీతీరం ✱ నందివాహనంపై పార్వతీపరమేశ్వరుల ఊరేగింపు ✱ మార్మోగిన శివనాస్మరణం ✱ పోలీసుల కనుసన్నల్లోనే ఉత్సవం ✱ లక్షలాది తరలివచ్చిన భక్తజనం ✱ ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ✱ ఇబ్బందులు పడిన భక్తులు

**జలుమూరు/శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 (వార్త):** శ్రీముఖలింగం.. భక్తజన సంద్రంతో ముద్దయింది. శివనామస్మరణతో మార్మోగింది. శ్రీముఖలింగేశ్వరస్వామి చక్రతీర్థ స్నానానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు రోజు శుక్రవారం అర్చకులు పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు పాడ్యమి ఘడియలు తగలగానే ఉత్సవమూర్తులకు నూతనవస్త్రాలు ధరించి పూలమాలలుతో అలంకరించారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ అర్చకులు బయటకు తెచ్చి నంది వాహనంపై శ్రీముఖలింగం ఆలయం నుంచి వంశధార నదిలోని మిరియాపల్లి రేవుకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సంప్రదాయం ప్రకారం మిరియాపల్లి గ్రామస్థులు స్వామి వారిని ఆహ్వానం పలికి పూజలు చేశారు. ఆ తర్వాత పార్వతీ పరమేశ్వరులకు వంశధారనదిలో చక్రతీర్థ స్నానాలు చేయించారు. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు నదిలో స్నానాలు చేశారు. తిరిగి ఆలయానికి నందివాహనంపై తీసుకువచ్చారు. ఎస్పీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో టెక్కలి డీఎస్పీ మూర్తి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి.ప్రభాకరరావు, తహసీల్దారు జన్ని రామారావు తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది తరలిరావడంతో ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు అంతటా పోలీసుల కనుసన్నల్లోనే జరిగింది. సుమారు లక్షకుపైగానే భక్తజనం స్వామి వారి చక్రతీర్థ స్నానానికి తరలివచ్చారు.

# మూడు దశాబ్దాల ఉద్యోగ ప్రయాణం.. సంతృప్తి ఇచ్చింది

✱ టీపీవో ఉమామహేశ్వరరావు
✱ పదవీ విరమణ చేసిన ఉమమహేశ్వరరావుకు సన్మానం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 (వార్త):** మూడు దశాబ్దాల పైచిలుకు ఉద్యోగ ప్రయాణం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చిందని శ్రీకాకుళం టౌన్ ప్లానింగ్ అధికారి యామల ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్, క్రీడా సంఘాల ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన ఉమా మహేశ్వరరావును ఘనంగా సత్కరించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 1993లో ఆమదాలవలస మున్సిపాలిటీలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించానన్నారు. 1998లో ఇచ్చాపురం, 2003లో భీమవరం, 2007లో పలాస కాశీబుగ్గ, 2009లో శ్రీకాకుళం, 2015లో విజయనగరం, 2016లో గ్రేట్ విశాఖ, 2023లో శ్రీకాకుళం బదిలీ అయిందన్నారు. 32 సంవత్సరాలు ఉద్యోగ కాలంలో అందరి సహకారంతో సేవలు అందించానన్నారు. శ్రీకాకుళం, పలాస, విశాఖపట్నం లో పనిచేసినప్పుడు వరుసగా 4 సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులు అందుకున్నానని ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, శాసపు జోగినాయుడు, బీవీ రవిశంకర్, గుడ్ల జగ్గారావు, ఎం.మల్లిబాబు, మెట్ట ధనుంజయ భట్ల, గురు ఆనందరావు, గేదెల లక్ష్మీ, రామ్‌బాయి, వాసంతి, అడపా శాంతి, గుడ్ల గోపాలరావు, జి.వాసుదేవరావు, టేకి రాజు, క్రీడా సంఘాల నాయకులు రాజీవ్, సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.



# బీర్లు తరలిస్తున్న కారు సీజ్

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి28(వార్త):** ఈదుపురం జంక్షన్ వద్ద 5 బాక్సులలో బీర్లు తరలిస్తున్న కార్‌ను సీజ్ చేసినట్లు మొబైల్ ఎక్సైజ్ సీఐ జీవీ రమణ తెలిపారు. ఒడిశా నుంచి అక్రమంగా తరలిస్తున్న నిస్సాన్ కార్ ను స్వాధీ నం పర్చుకొని సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన వ్యక్తి మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు పదివేల రూపా యలు ఉంటుందని తెలిపారు.

ఈ దాడిలో ఎక్సైజ్ సిబ్బంది విటలేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పలాస రైల్వే వంతెన నిర్మాణానికి రూ.46.64 కోట్లు

**- హర్షం వ్యక్తం చేసిన ప్రజానీకం**

**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** కాశీబుగ్గ ఎల్సి గేటు వద్ద రైల్వే వంతెన కోసం ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూసిన ప్రజలకు ఒక శుభవార్త కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణానికి46.64 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలియజేయడంతో పలాస పరిసర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల పలాస కాశీబుగ్గ జంట పట్టణాల వాసుల కల నెరవేరింది. కాశీబుగ్గలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఓ జీఓను విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం ఆవిర్భవించాక ఈ ప్రాంతం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ఎమ్మెల్యే గౌతు శిరీష ఆ బ్రిడ్జిని పూర్తి చేయాలనే దీక్ష ఆమె పట్టుదలకృషి సత్ఫలితాన్నిచ్చింది. ఇందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం ఎనలేనిది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ఈ ప్రాంత ప్రజల ప్రయాణకష్టాలను తొలగించేందుకు కేంద్ర రైల్వే



మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను ఢిల్లీలో కలసి విజనప్తులందించారు. ఆమె చిత్తశుద్ధితో అడుగులు వేయడంతో రైల్వే శాఖ నిధులు మంజూరు చేసింది. ఇదిలాఉండగా, గత వైసీపీ పాలకుని అసమర్ధత కారణంగా పలాస ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. ఒక పనిని పూర్తి చేయడానికి రెండు సార్లు శంకుస్థాపనలు చేసి కూడా చతికిలపడిపోయిన వైనం ఈ ప్రాంతప్రజలకు బాగా తెలుసు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే హస్తిన పర్యటన ఫలితాన్నిచ్చింది.

ఇందులో భాగంగా రూ. 46.64 కోట్ల సవరించిన అంచనాలతో పూర్తిగా రైల్వే శాఖ చేపట్టేలా జీఓ విడుదలవ్వడం పట్ల కూటమి నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** టౌన్ ప్లానింగ్ విభాగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. శుక్రవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగమునకు సంబంధించి కమిషనర్ అధ్యక్షతన ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగముకు సంబంధించిన పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని, ఆక్రమణ పన్నులు, అడ్వర్టైజ్మెంట్ పన్నులను పూర్తి శాతంవసూలు చేయవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో టిపిఓ వరభూషణరావు, టౌన్ ప్లానింగ్‌కార్యదర్శులు,మున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు.

# కులానికి ద్రోహం చేస్తే సహించేది లేదు

**- మద్యం షాపుల టెండర్‌లో**

**బినామీలకు అవకాశం ఇస్తున్నారు**

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం**

**- సొండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు**

**రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి**

**టెక్కలి, ఫిబ్రవరి 28(వార్త):** కులానికి ఎవరు ద్రోహం చేసినా సహించేది లేదని సొండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన టెక్కలిలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సొండి కులస్తులకు నాలుగు మద్యం షాపులు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కులగణాంకాలు ఇంకా కాలేదని దీంతో జనాభా ప్రాతిపధికన తమకు దుకాణాలు కేటాయించాలని కోరారు. భవిష్యత్‌లో మరిన్ని షాపులు తమ సామాజిక వర్గానికి వచ్చేలా రాష్ట్ర సంఘం సభ్యులు ఆదివారం శ్రీకాకుళంలో సమావేశమవుతున్నట్లు చెప్పారు. కులస్తులకు మభ్యపెట్టి టెండర్‌లో బినామీలుగా ఉంటున్న కొందరు వ్యక్తుల వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తప్పుగా ఖండిస్తోందన్నారు. కులస్తులను ద్రోహం చేసే ఏ వ్యాపారస్తులైనా రాష్ట్ర సంఘం ఒప్పుకోదని, కులానికి జరిగిన అన్యాయాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని



దానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.

# పెద్దపాడు గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రిన్సిపాల్ యస్.రంగమణి**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28(వార్త):** పెద్దపాడు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ యస్.రంగ మణి తెలిపారు. అభ్యర్ధులు ఈ నెల ఆరులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలి. ప్రవేశము కొరకు %https://apbragcet.apcfss.in%. విద్యాలయాల ప్రధానాచార్యులును సంప్రదించగలరు. బాలికలకు ప్రవేశ పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన మార్కులు ఆధారంగా వారికి సీట్లు కేటాయించబడుతాయి. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ ఆరున ఉంటుందన్నారు.

**ప్రవేశాలకు అర్హతలివే..**

1) వయసు 5వ తరగతి : ఎస్.సి / ఎస్.టి విద్యార్థులు తేది 01-09-2012 నుండి 31-08-2016 మధ్య, ఓ.సి, బి.సి, ఎస్.సి కన్వెర్టెడ్ క్రిస్టియన్ () విద్యార్థులు తేది 01-09-2014 నుండి 31-08-2016 మధ్య జన్మించిన వారై ఉండాలి.

2) వయసు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం:- 31-08-2025 నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. ఈ ఏడాదిలో 10వ తరగతి పబ్లిక్



పరీక్షకు (మార్చ్-2025) హజరవుతున్న వారు మాత్రమే అర్హులు.

3) ఆదాయ పరిమితి : అభ్యర్థి యొక్క తల్లి, తండ్రి/ సంగక్షకులు వారి ఆదాయం రూ.1,00,000/- మించి ఉండరాదు. గ్రామ సచివాలయం / తహశీల్దార్/ ద్వారా ధ్రువీకరించబడాలి. వివరాలకు ప్రిన్సిపాల్ యుఎస్.రంగ మణి 9704550007 సంప్రదించాలని సూచించారు.

-విద్యార్థులు డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా లేదా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చు. మరియు ఆన్లైన్ లో దరఖాస్తు చేయుటకు ఎటువంటి రుసుమును చెల్లించవలసిన అవసరం లేదు.

-విద్యార్థులు 5వ తరగతి లేదా జూనియర్ ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి ఎంచుకున్న పాఠశాల/కళాశాల వివరాలను ఆన్లైన్ దరఖాస్తులో తప్పనిసరిగా అందించాలి.

- జూనియర్ ఇంటర్మీడియట్ కోసం దరఖాస్తు చేసుకున్న నీట్ లేదా ఐఐటీ కోచింగ్ సెంటర్లో చేరడానికి ఇష్టపడే విద్యార్థులు సెంటర్, గ్రూప్ ఎంపికను సముచితముగా ఎంచుకోవాలి.

-ఒకసారి విద్యార్థి ఆన్ లైన్లో దరఖాస్తు చేసిన తరువాత ఎటువంటి మార్పులు చేయుటకు వీలుపడదు.

-2026 విద్యా సంవత్సరమునకు సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకున్న బాలికలు కి పరీక్ష నిర్వహించి అందులో మెరిట్ ఆధారంగా వారికి సీట్లు కేటాయించబడుతాయి.



# ఆంధ్రా మహిళా ఉత్సవ్ జయప్రదం చేయాలి

**మందస, ఫిబ్రవరి 28(వార్త):** మహిళా సంఘ సభ్యులందరి సహకారంతో ఆంధ్ర మహిళా ఉత్సవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక హరిపురం క్లస్టర్ స్థాయి సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మంచి ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యంతో ఓ.ఎన్.డి.సి. (ఓపెన్ నెట్వర్క్ ఇన్ డిజిటల్ కామర్స్) లో నమోదు చేయించి గ్రామీణ మహిళా ఉత్పత్తులను ఆన్లైన్ విధానములో ప్రతి పల్లెలో గల మహిళలు కూడా తమ సొంత ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా బుక్ చేసుకుని వినియోగించుకోవచ్చని సూచించారు. రాష్ట్రంలో మన స్వయం శక్తి మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో ప్రతీ మన స్వయం శక్తి సంఘ సభ్యురాలు కు కూడా అవగాహన కల్పించి ఆన్లైన్ ద్వారా అందుబాటులోనికి తెప్పించుకోనే విధానాన్ని సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించి బుక్ చేయించాల్సిన బాధ్యత సిబ్బంది అందరిపైనా ఉందని వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మీనాక్షి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, హరిపురం క్లస్టర్ వివోఏలు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

**మందస, ఫిబ్రవరి 28(వార్త):** పాడి పశువులలో గాలికుంటువ్యాధి అత్యంత ప్రమాదకరమని, పాడి రైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి అన్నారు. మందసలో మాట్లాడుతూ పశు సంవర్థక శాఖ ద్వారా ఈ నెల 1వ తేది నుండి 30వ తేది వరకు చేపడుతున్న ఉచిత గాలికుంటువ్యాధి నివారణా టీకాల కార్యక్రమంలో తప్పనిసరిగా తమ పశువులకు వేయించుకోవాలని సూచించారు.



వ్యాధి వైరస్ వల్ల సోకుతుందని, ఇది అంటువ్యాధని, ఒక పశువునుండి మరో పశువుకు కలుషిత నీరు, మేత వలన సోకుతుందని తెలియజేసారు. వ్యాధి బారిన పడిన పశువులు తీవ్ర జ్వరంతో బాధపడుతుంటాయని, నోటిలో, కాళ్ళ గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయన్నారు. నోటి నుండి తీగలు మాదిరిగా చొంగ కారుతూ తిండి మాని నీరసిస్తాయని, వ్యాధి బారిన పడిన పశువులలో పాలదిగుబడి తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం, పని సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయన్నారు. వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలియజేసారు. మండలంలో గల అన్ని గ్రామాలలో ఈ వ్యాధి రాకుండా వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేస్తున్నామని, పాడిరైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ద్వారా వేస్తున్న ఈ టీకాలను వినియోగించుకోవాలని సూచించారు.

# 108లో ప్రసవం

**కొత్తూరు, ఫిబ్రవరి 28(వార్త):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడటమే కాదు. పురిటి నొప్పులతో ఉన్న గర్భవతికి కాన్పు కూడా చేశారు. ఓ మగబిడ్డ కు లోకాన్ని చూపించడంతో మానవత్వాన్ని చాటి చెప్పారు. ఈ సంఘటన గురువారం నాడు రాత్రి జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా,సీతంపేట మండలంలోని మండ దేసరి గూడ గ్రామానికి చెందిన సవర సరస్వతి పురిటినొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు కొత్తూరు108 కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న108 సిబ్బంది ఈ.ఎన్. టి, యల్.రాము,పైలట్ యస్.లక్ష్మణరావు లు తక్షణం స్పందించి గ్రామానికి చేరుకున్నారు.గర్భిణిని వాహనంలో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో పురిటినొప్పులు అధికమైయ్యాయి. దీంతో అంబులెన్స్ లోనే సిబ్బంది సాధారణ ప్రసవం చేసి తల్లి బిడ్డను కాపాడారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరించిన అంబులెన్స్ సిబ్బంది ఈ.ఎన్.టి రాము, పైలెట్ లక్ష్మణరావు లకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# చండేశ్వర ఆలయానికి 'లోకేశ్వరరావు' వితరణ



**మందస, ఫిబ్రవరి 28(వార్త):** మందస పట్టణంలోని దేవరవీధికి చెందిన పిల్లి లోకేశ్వరరావు వితరణ చూపారు. ఉమాగిరి గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీచండేశ్వర ఆలయంలోని మూడు గదులకు రూ.25వేలు విలువ చేసే టైల్స్ను అందజేశారు. గతంలో ఆలయంలో ఫ్లోరింగ్ ఉండగా.. నేడు టైల్స్ వేయడంతో ఆలయం అందంగా మారింది. లోకేశ్వరరావు టైల్స్ అందజేయడంతో ఆలయ బాధ్యతలు చూస్తున్న ప్రఫుల్కుమార్మాస్టారు దాతకు అభినందించారు. మందసతో పాటు చుట్టు పక్కలకు చెందిన భక్తులు కూడా లోకేశ్వరరావు దాతృత్వాన్ని అభినందించారు.




## మందసలో టైలర్స్ డే వేడుకలు

**మందస, ఫిబ్రవరి 28(వార్త):** మందసలో టైలర్స్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నిత్యం గంటల తరబడి కుట్టుమిషన్ వద్ద కూర్చుని దుస్తులు కుట్టాల్సి వస్తుందని, దీనివల్ల దర్జీలకు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని టైలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల వయస్సు దాటిన దర్జీలకు సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని కుట్టుమిషన్లు, పరికరాలు ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. టైలరింగ్ షాపులకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించాలని సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన టైలర్ల కుటుంబాలకు కాలనీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ,రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం దర్జీల సమస్యలు పరిష్కరించాలని, రెక్కాడితేనే డొక్కా నిండే దర్జీల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. టైలర్ల కుటుంబాలకు ఉచిత ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసి అనారోగ్యంతో మరణించిన టైలర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆర్.తారకేశ్వరరావు, బి.హరికృష్ణ రెడ్డి, నటరాజు, బి.శంకరరావు, కె.లక్ష్మణరావు, కె.సంతోష్, టి.అవినాష్, డి.గాంధీ, ఎస్.సూర్యనారాయణ, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వివి రమణమూర్తి , కంచుమాయి ట్రాలీ రిక్షా కార్మిక సంఘం అధ్యక్షుడు బి సాంబమూర్తి, నాయకులు ఎస్.బాలరాజు, ఎం.కామేసు తదితరులు పాల్గొన్నారు.

## ఖగపతి మాస్టారుకు అరుదైన అవకాశం



**మందస, ఫిబ్రవరి 28(వార్త):** భేతాళపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కీలు ఖగపతి మాస్టారుకు అరుదైన అవకాశం దక్కింది. ఉపాధ్యాయునిగా మంచి సేవలు అందిస్తున్నారు. గుర్తింపు తెచ్చుకుంటున్నారు. సిక్కోలు యాస పై ఆయనకు మంచి గౌరవం దక్కింది. 'చిన్నబోతున్న సిక్కోలు యాస' ఖగపతి మాస్టారుకు అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాతీయ తెలుగు బాషా ఉత్సవాలు-2025 ఆహ్వానం అందింది. తిరుపతి వేదికగా జరిగే అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు-2025లో భాగంగా తెలుగు మాండలికాలు-ప్రాంతీయతలు, చిన్నబోతున్న సిక్కోలు (శ్రీకాకుళం)యాస" అనే అంశంపై ఖగపతి మాష్టర్ రాసిన పత్రాన్ని ఎంపిక చేసిన పత్ర సమర్పణకు మన ఖగపతి మాష్టర్ హాజరయ్యారు. తెలుగు సంపద బెంగళూరు నిర్వహణ బృందం ఖగపతి మాస్టారు రాసిన పత్ర సమర్పణకు అవకాశం కల్పించారు. ఖగపతి తెలుగు పి.హెచ్.డి లో ఉత్తమ ర్యాంకు సాధించి, ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నూతన జాతీయ విద్యా సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు, తెలుగు భాషా అభిమానులు ఖగపతి మాస్టారుకు అభినందనలు తెలిపారు.

## బడ్జెట్లో మూలధన వ్యయం పెంపుపై హర్షం



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** వార్షిక బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ మూలధన వ్యయం పెంచుట హర్షనీయమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ఏపీఎన్జీవోస్ పలాస. అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. శుక్రవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024- 25లో మూలధన వ్యయం 32,712 కోట్లు కేటాయించారు. గత మూడు సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కంటే ఇది ఎక్కువని తెలిపారు. దీనివల్ల సంపద సృష్టించడానికి ఉపయోగపడుతుందని, అలాగే మనము పెట్టిన పెట్టుబడి వలన రెవెన్యూ పెరిగి ఎకానమీ గ్రోత్ మరింత పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయిని చెప్పారు. రెవెన్యూ లోటు 34,743 కోట్లు , ఫిసికల్ డిఫిక్ట్ 68,742 కోట్లు , ప్రైమరీ డెఫిషెట్ 39,388 కోట్లు జి ఎస్ డి పి 2.12%, 4.19%గా పేర్కొన్నారు.

## టీచర్గా చౌదరివలస వాసి ఎంపిక



**వంగర, ఫిబ్రవరి 28(వార్త):** చౌదరి వలస గ్రామానికి చెందిన పొట్నూరు నూకరాజు రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. దీంతో వారి తల్లిదండ్రులైన పొట్నూరు సింహాచలం, ఆదిలక్ష్మి దంపతులతో పాటు అన్నదమ్ములు, వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందానికి గురయ్యారు. వీరితో పాటుగా గ్రామ పెద్దలు, వారి స్నేహితులు ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాజాం డివిజనల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి ఇదే మొట్టమొదట ప్రభుత్వ ఉద్యోగమని తెలియజేశారు.

# సాగునీటి వనరుల అభివృద్ధికి కృషి

**-మంత్రి నిమ్మలతో పలాస ఎమ్మెల్యే శిరీష: భేటీ**

**-ఆఫ్ షోర్ రిజర్వాయర్,**

**దామోదర్ సాగర్, జంతిబందలపై చర్చ**



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** అన్నదాత అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారుని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష. విజయవాడ జలవనురుల శాఖ కార్యాలయం లో మంత్రి నిమ్మల రామానాయుడుని శుక్రవారం ఆమె కలిశారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన పనులను ప్రారంభించి త్వరితంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే మందస మండలంలోని దామోదరసాగర్, జంతిబంద మినీ రిజర్వాయర్లకు నిధులు కేటాయించి, ఆ ప్రాంత రైతులకు సాగునీరందించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వంగరలో ట్రైనింగ్ డీఆర్డీఏ పీడీ నారాయణ పర్యటన



**వంగర, ఫిబ్రవరి 28(వార్త):** ప్రకాశం జిల్లా డీఆర్డీఏ పీడీ కొత్తగా బాధ్యతలు చేపట్టిన టి. నారాయణని ట్రైనింగ్ నిమిత్తం వారం రోజుల పాటు విజయనగరం జిల్లాకు సెర్ప్ సీఈఓ వి.కరుణ పంపించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆయన వంగర మండలంలో కొప్పర గ్రామాన్ని సందర్శించారు. కొప్పర మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై సంఘాల పని తీరు, సంఘ సభ్యులు చేపట్టిన జీవనోపాధి తదితర కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజులమ్మ సంఘ సభ్యురాలు లగ్గు మౌనిక ఏర్పాటు చేసిన మాప్ స్టిక్ యూనిట్ మరియు డాల్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించి వచ్చే ఆదాయం మరియు ఖర్చులను అడిగి తెలుసుకున్నారు. విజయనగరం అడిషనల్ పథక సంచాలకులు కె .సావిత్రి మండలంలో మహిళా సంఘాలు పని తీరు, అమలు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమాలు గురించి ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ ఏ.చిరంజీవి, టి.మంగమ్మ, సీతారాం, స్త్రీ నిధి మేనేజర్ వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా రోగులకు మార్బులిటి మేనేజ్మెంట్ కిట్లు పంపిణీ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28(వార్త):** ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీవీ బాలమురళీకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన ఆదివారంపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన ఎఫ్ఎంఎం కిట్లు పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఫైలేరియా ( బోదకాలు)రోగులకు పలు సూచనలు చేశారు. ఫైలేరియా మార్బులిటి మేనేజ్మెంట్ కిట్లు వలన కలిగే ఉపయోగాలు వివరించారు. కిట్లోని టబ్, జగ్, సబ్బు, టవల్, అయిట్మెంట్ ఫైలేరియా రోగులకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. రోగులు వీటితో స్వయంగా ఇంటి వద్ద డ్రెస్సింగ్ చేసుకునే వీలు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పీవీ సత్యనారాయణ, వైద్యాధికారి హరినాయుడు, పేరా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారా లీగల్ వలంటీర్స్కు శిక్షణ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక న్యాయ సేవా సదన్ నందు జిల్లాలో గల పారా లీగల్ వలంటీర్స్కు శిక్షణ ఏర్పాటు చేశారు. ప్రజలలో న్యాయ విజ్ఞానం ఎక్కువగా చేరే విధంగా ఈ పారా లీగల్ వలంటీర్స్ పని చేయనున్నారు అని తెలిపారు. ప్రజల మధ్య చట్టాలు గురించి అవగాహన కల్పించడంలో, న్యాయం అందరికీ అందు బాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పారా లీగల్ వలంటీర్స్ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారా లీగల్ వలంటీర్స్ కి గాను పిల్లల , ఆస్తి, కుటుంబ వివాదాల చట్టాలు, క్రిమినల్ చట్టాలు, నల్సా, అసంఘటిత రంగ కార్మికుల స్కీమ్, గృహ హింస చట్టం, పని ప్రదేశాలలో మహిళలపై హింస చట్టాలు, లింగ నిర్ధారణ చట్టం, కనీస వేతనాలు చట్టం, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల (అట్రాసిటీ ల నిరోదక ) చట్టం గూర్చి విపులముగా ప్రభుత్వ అధికారులు, న్యాయవాదులతో, శిక్షణ ఇచ్చారు. అలాగే వీరికి ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతున్న విధులను దగ్గరగా సమీక్షించి అచ్చట జరుగున్న పని విధులను వివరించారు. తదుపరి పారా లీగల్ వాలంటీర్స్ కి ఐడి కార్డులను బహుకరించారు.

## వైభవంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

**కొత్తూరు, ఫిబ్రవరి 28 (వార్త):** కృష్ణాపురం, మెట్టూరు బిట్-1 లోని శ్రీ ఉమా నీలకంటేశ్వరస్వామి వారి దేవాలయంలో జరుగుతున్నటువంటి శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు బుర్లే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం స్వామివారి సన్నిధిలో అన్న ప్రసాదం ఏర్పాటు చేయడమైనది.భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో ఈ యెక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు వైస్సార్సీపీ మాజీ రాష్ట్ర తూర్పు కాపు చైర్మన్ మావిడి శ్రీకాంత్,యల్.ఎన్. పేట జడ్పిటిసి కిల్లారి త్రినాధరావు,మాజీ ఏ.ఎం.సి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రూ.3.22లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్ హర్షణీయం

**-ఏపీ టీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు**



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్‌ను రూపొందించడం పై ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ వజ్జ బాబూరావు హర్షం వ్యక్తం చేసారు.

ఇది పేదల బడ్జెట్ అని ఇందులో అన్ని రంగాల వారికి చేయూతనిచ్చే దిశగా ఉందని అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వంతోనే వస్తుందని ఈ బడ్జెట్ ద్వారా తెలిపారని మన ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు హర్షం వ్యక్తం చేశారు.

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐని సత్కరించిన ఎస్పీ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28(వార్త):** సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి శుక్రవారం పదవీ విరమణ పొంన్న జలుమూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) బి.లక్ష్మీనారాయణను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శాలువాలు తో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలోకి ప్రవేశించిన నాటి నుంచి నేటి వరకు అహర్నిశలు ప్రజల కొరకు పోలీస్ సేవలు అందించి, పదవి విరమణ పొందడం అదృష్టమని, పదవీ విరమణ పొందడం బాధగానే ఉంటుందని కానీ జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవి విరమణ పొందడం అనే అంశం సహజం అన్నారు. ఉద్యోగంలో చేరినప్పుడు మొదటి రోజు ఎలా సంతోషంగా ఉంటామో చివరి రోజున కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని తెలిపారు.పదవి విరమణ పొందిన తరువాత మీ కుటుంబ సభ్యులతో మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుతారని, పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉండి మీ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటామని, మిగిలిన మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ కనబరచాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ఈ సన్మాన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, డిఎస్పి ఎల్ శేషాద్రి, పరిపాలన అధికారి సి.హెచ్ గోపీనాథ్, కార్యాలయ సిబ్బంది, ఏఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, "సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించడం, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడం మా లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని అన్నారు. భారతదేశం సైన్స్ టెక్నాలజీ రంగాలలో మరింత అభివృద్ధి చెందడానికి యువత కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు. భౌతికశాస్త్ర అధ్యాపకులు హేమాచలం సైన్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. సైన్స్ అధ్యాపకులు తారకేశ్వరరావు, సునీత, తిరుపతిరావు, స్టాటిస్టిక్స్ రాజేష్, జంతుశాస్త్ర అధ్యాపకులు ఎంహెచ్కి ప్రసాద్, కోదండరావు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా, వారిలో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించింది. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని, దేశానికి గర్వకారణంగా నిలవాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ వెంకటరమణ, సైన్స్ ఇన్చార్జ్ శ్రీనివాస్ పట్నాయక్, పీడీ మధు, లైబ్రేరియన్ నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28(వార్త):** ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) శ్రీకాకుళంలో "నేషనల్ సైన్స్ డే " శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-నిత్య జీవితంలో ఉన్న సమస్యలు, అనగా నీటి కాలుష్యము, ఆహారపు కల్తీ, వంటి వాటికి శాశ్వత పరిష్కారాలు కనుగొనే దిశగా సైన్స్ పరిశోధనలు కొనసాగాలని తెలియజేస్తూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి. నాగేశ్వరరావు (మాజీ వైస్ ఛాన్సలర్, ఆంధ్ర యూనివర్సిటీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -2047 భారత్ వికసిత్ భారతదేశంగా రూపొందించడానికి దేశ యువత ప్రధాన పాత్ర పోషించాలని, విద్యార్థులంతా విజ్ఞాన శాస్త్ర రహస్యాలను ఛేదించడానికి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అన్నారు. విద్యార్థినులు సైన్సు ప్రాజెక్టులు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకరనారాయణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు, ఐక్యూఎసి కోఆర్డినే టర్ ఎస్. పద్మావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్రం డాక్టర్ టి.స్వర్ణలత, కెమిస్ట్రీ శాఖ డాక్టర్ పి .సూర్య సునీత, మైక్రో బయాలజీ శాఖా డాక్టర్ పి.లలిత మొదలైన వారు సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలలోని సైన్స్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**-108 సైన్స్ ప్రాజెక్ట్స్**

**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** రామకృష్ణాపురంల్లో 108 సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శించి ఉపాధ్యాయులను, సందర్శకులను అబ్బురుపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఏపీ ట్రాన్స్కో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జి లింగరాజు పాల్గొని ప్రాజెక్ట్స్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జరుపుకుంటారు. ఈ రోజును భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928లో "రామన్ ఎఫెక్ట్" అనే కాంతి దృగ్విషయం కనుగొన్న రోజు జ్ఞాపకార్థం ఎంచుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ప్రత్యేకత ఏమిటంటే, భారతదేశంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిని జరుపుకోవడం, విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను ప్రజలకు, ముఖ్యంగా యువతకు తెలియజేయడం మరియు భారతీయ శాస్త్రవేత్తల సాధనలను గుర్తించడం. ఈ రోజున దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, సదస్సులు మరియు పోటీలను నిర్వహిస్తాయి. 2025 సంవత్సరంలో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రత్యేకత "సుస్థిర భవిష్యత్తు కోసం విజ్ఞాన శాస్త్రం" అనే నేపథ్యంతో జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం, పర్యావరణ మార్పులు, నవీకరణీయ ఇంధన వనరులు, మరియు వాతావరణ మార్పు పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ భారతదేశంలో శాస్త్రీయ పరిశోధనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాళాసు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు సూర్యతేజ, ఋషీ కేష్ అశోక్, అరుణ, చిన్నారావు, సంతోష్, కళ్యాణి, మాధురి, జ్ఞానేశ్వరి, స్రవంతి, అనుదీప్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాళాసు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు సూర్యతేజ, ఋషీ కేష్ అశోక్, అరుణ, చిన్నారావు, సంతోష్, కళ్యాణి, మాధురి, జ్ఞానేశ్వరి, స్రవంతి, అనుదీప్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మండల స్థాయి క్విజ్ పోటీల్లో అరసాడ హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం

**వంగర, ఫిబ్రవరి 28(వార్త):** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వంగర మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సంపాదించారు. శుక్రవారం వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన మండల స్థాయి పోటీలను వంగర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముద్దాడ రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని వంగర, అరసాడ,అంబేద్కర్ గురుకుల మడ్డవలస, ఎం. సీతారాంపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో పాల్గొనగా అరసాడ హై స్కూల్‌కి చెందిన ఎల్.లోకేశ్వరి. ఎం.మోక్ష, ఎల్.ఇందుమతినాయుడు ప్రథమ స్థానాన్ని సంపాదించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మార్చి 1 విజయనగరంలోని మున్సిపల్ హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాన్ని సంపాదించిన విద్యార్థులకు వంగర మండల విద్యాశాఖ అధికారులు పి. ప్రవీణ్ కుమార్, కే.జగదీశ్వరీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముద్దాడ. రమణమ్మ, అరసాడ హైస్కూల్ ఉపాధ్యాయులు చింతాడ. అప్పలరాజు, ఉపాధ్యాయులు ఎస్.జయకృష్ణ, డి.సత్తిబాబు, సూర్య, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఏటీఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**పలాస, ఫిబ్రవరి 28(వార్త):** నేషనల్ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ స్కీం (ఎన్ ఏ టి ఎస) కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు కొరకు ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన శిక్షణా కార్యక్రమం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు తెలిపారు. శుక్రవారం ఈ శిక్షణకు అర్హత గల వారితో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు 2021-2025 మధ్యలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు ఆశ సొసైటీ వారి ఆధ్వర్యంలో శిక్షణను ఆన్లైన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందిని చెప్పారు. ఈ శిక్షణకు ఎంపికైన వారికి నెలకు 4,500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 54 వేల రూపాయలు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందిని వెల్లడించారు. ఈ శిక్షణలో ఉపాధి నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు, వ్యవస్థాపకత శిక్షణ ( ఎంటర్ప్రెనేర్షిప్ ట్రైనింగ్ ) మొదలగునవి కలవు. ఈ శిక్షణ పూర్తయిన తర్వాత టెస్టులో పాస్ అయిన వారికి ఎన్ ఎస్ డి సి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. ఈ సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగాలు పొందుటకు ఎక్కువగా అవకాశం కలదని తెలియజేశారు. మిగిలిన వివరముల కొరకు మెప్మా విభాగమునకు వచ్చి సంప్రదించవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎం ఎం మోహనరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించరా?

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28(వార్త):** నౌపడ పంచాయితీ వైయస్సార్ కాలనీలో అనపాన నగేష్ ప్రభుత్వ స్థలం ఆక్రమించారని ఆర్డీవోకు ఉలాస మోహిని ఇచ్చిన ఫిర్యాదు చేయగా గురువారం పంచాయతీ కార్యదర్శి ఉమాపతి, వీఆర్వో మంగులు, విలేజ్ సర్వేయర్ శివాజీ సంయుక్తంగా గురువారం సర్వే చేయగా కొంత ఆక్రమణను గుర్తించారు. ఆక్రమించిన స్థలంలో బోరు ఉండటంతో తక్ష ణమే బోరును తొలగించాలని అధికారులు నగేష్‌కు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చినప్పటికీ నగేష్ బోరు ను తొలగించకపోవడంతో ఫిర్యాదుదారులు పంచాయతీ కార్యదర్శులు నిలదీశారు. అధికారులు ఆదేశాలు జారీ చేసిన ఆక్రమణలను తొలగించరా అంటూ ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉమాపతిని వివరణ కోరగా నగేష్ కు ఆక్రమణలో ఉన్న బోరును తొలగించా లని నోటీసులు ఇచ్చామని రెండు రోజుల్లో తొలగిస్తామని, మరోసారి మండల సర్వేయర్ తో సర్వే జరపాలని నగేష్ కోరినట్లు ఆయన తెలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546